**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.14.04.2021.**

## యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా, గంజాయికి అలవాటు పడిన 32 మందికి టాస్క్‌ఫోర్స్ పోలీస్ వారి ఆధ్వర్యంలో కౌన్సిలింగ్

విజయవాడ నగరంలో గంజాయి సేవించే వారికి విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు విజయవాడ నగరంలో వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధిలలో మరియు కళాశాలలో యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమాలను టాస్క్‌ఫోర్స్ అధికారులు మరియు సిబ్బందితో అవగాహన కల్పించడం జరుగుతోంది.

ఈ క్రమంలో విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలలో ఈ మధ్యకాలంలో గంజాయికి అలవాటు పడిన 32 మందికి ది.14.04.2021వ తేదీన పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ నందు టాస్క్‌ఫోర్స్ ఏ.డి.సి.పి. శ్రీ డా॥ కె.వి.శ్రీనివాసరావు గారు మరియు టాస్క్‌ఫోర్స్ ఏ.సి.పి. శ్రీ జి.వి.రమణమూర్తి మరియు శ్రీ వి.ఎస్.ఎన్.వర్మ గారలు కౌన్సిలింగ్ నిర్వహించి అవగాహన కలిగించడం జరిగింది.

ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ ఏ.డి.సి.పి. గారు వారితో మాట్లాడుతూ...ప్రపంచ మానవాళికి పెనుభూతమైన గంజాయి సేవించడం వలన తమ ఆరోగ్యానికి కలిగే నష్టాలను గురించి వివరించారు. ఆటో డ్రైవర్స్ మరియు చిన్న చిన్న పనులు చేసుకునే వారు చెడు స్నేహితుల ప్రభావం వలన గంజాయికి అలవాటు పడినట్లు, ప్రస్తుతం మానివేయడం జరిగిందని చెప్పారు. మీలో ఇంకా ఎవరైనా ఈ అలవాటు నుండి మానుకోని వారు వుంటే వారికి పోలీస్ వారి సమక్షంలో పాత గవర్నమెంట్ హాస్పిటల్‌లో గల కౌన్సిలింగ్ సెంటర్‌కు పంపి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వారు పూర్తిగా ఈ గంజాయిని సేవించడం మానేవిదంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారికి తెలియజేసినారు.

ఇదే విషయాన్ని వారి తల్లిదండ్రులకు కూడా చెప్పడం జరిగింది. ఇంకా ఎవరైనా గంజాయి సేవించే వారి గురించి సమాచారం తెలిస్తే, పోలీసు వారి దృష్టికి తీసుకుని రావాలని, అటువంటి వారిని ముందుగానే గుర్తించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి దానికి బానిసలు కాకుండా యుండుటకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇక ముందు కూడా యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమాలను కొనసాగించడం జరుగుతుందని టాస్క్‌ఫోర్స్ ఏ.డి.సి.పి. గారు తెల్పినారు.

ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ ఏ.డి.సి.పి శ్రీ డా॥కె.వి.శ్రీనివాసరావు, ఏసిపిలు శ్రీ జి.వి.రమణమూర్తి, శ్రీ వి.ఎస్.ఎన్.వర్మ, ఇన్‌స్పెక్టర్ శ్రీ పి.కృష్ణమోహన్ మరియు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

--x--